2024 (2) THCR

తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం, హైదరాబాద్

గౌరవనీయ న్యాయమూర్తి సూరేపల్లి నందా

రిట్ పిటిషన్ నం. 36737/2022

తీర్పు తేదీ:15.04.2024

శ్రీ రితేష్ కుమార్ అగర్వాల్ మరియు ఇతరులు
వర్సెస్
ఐ డి బి ఐ బ్యాంక్ మరియు ఇతరులు

ఉత్తర్వు:

పిటిషనర్ తరపున హాజరైన న్యాయవాది శ్రీ ఎస్. రాజగోపాలన్, ప్రతివాదుల తరపున హాజరైన స్టాండింగ్ కౌన్సెల్ శ్రీ శ్రీనివాస్ చిట్టూరు వాదనలు విన్నాను.

2. పిటిషనర్ ఈ క్రింది విధంగా అభ్యర్థన కోరుతూ ఈ కోర్టును ఆశ్రయించారు:

"ఉద్దేశపూర్వక ఎగవేతదారులను గుర్తించే డిక్లరేషన్ కమిటీ [ఈ పిటిషన్ లోని 2 వ ప్రతివాది] తేదీ 28.07.2021 న, నెంబర్. ఎస్ బి ఐ / ఎస్ ఏ ఏం బి / ఎస్ ఇ సి/జె వి కె / ఎల్ ఆర్ ఎస్ / 2020-2021/287 గల ప్రొసీడింగ్‌ల ద్వారా పిటిషనర్లను ఉద్దేశపూర్వక ఎగవేతదారులు గా ప్రకటించడానికి చేసిన దానిని, ఉద్దేశపూర్వక ఎగవేతదారుల సమీక్ష కమిటీ తదనుగుణముగా తేదీ 23.02.2022 న ఇచ్చిన ఉత్తర్వుల కు సంబంధించిన రికార్డును, ఈ కోర్ట్ కు పిలిపించి ఆ ఉత్తర్వుల ను రద్దు చేయుటకు ఆర్డర్ గాని రిట్ గాని మరీ ముఖ్యముగా, సెర్షియోరారీ స్వభావము గల రిట్ జారీ చేయగలందులకు"

3. ప్రస్తుత రిట్ పిటిషన్ కు మద్దతుగా పిటిషనర్లు దాఖలు చేసిన పిటిషన్ అఫిడవిట్ లోని అంశములు ఈ క్రింది విధముగా ఉన్నాయి:

ఏ) ఈ కేసు లోని పిటిషనరు నెంబర్లు 1 మరియు 2, కంపెనీల చట్టం ప్రకారం స్థాపించబడి కార్పొరేటు గుర్తింపు నెంబర్ ఎల్ 17116 టి జి 2004 పి ఎల్ సి 044053 కలిగిన రాజ్ వీర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ లోని సస్పెండ్ అయిన ప్రమోటర్లు. సదరు రాజ్ వీర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఖాతా ను 1 వ ప్రతివాది 29.06.2014 న నాన్ పెరఫార్మింగ్ ఖాతా గా వర్గీకరించారు.

బి) ఆ తర్వాత 1 వ ప్రతివాది 2019 సెప్టెంబర్ నెలలో రాజ్ వీర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ పై కంపెనీ దివాలా తీర్మాన ప్రక్రియ [ కార్పొరేటు ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ (CIRP) ను ప్రారంభం చేయమని కంపెనీ పిటిషన్ [ ఐ బి ] నెంబర్ 747/హెచ్ యు బి /2019 ను దాఖలు చేసినారు. దానితో వ్యథ చెందిన పీటిషనర్లు, ఆ చర్య విఫల తేదీ అయిన 29.06.2014 కు మూడు సంవత్సరములు పైబడి ఉన్నందున కంపెనీ దివాలా తీర్మాన ప్రక్రియ దరఖాస్తు ను లిమిటేషన్ చట్టం లోని సెక్షన్ 18 ప్రకారం కొట్టివేయాలని వ్రాసారు.

సి) ప్రతివాది 14.11.2019 తేదీ గల షోకాజు నోటీసు జారీ చేస్తూ దానిలో ఉద్దేశపూర్వక ఎగవేతదారులను గుర్తించే కమిటీ పిటిషనర్ల ఖాతా నడవడిని మరియు ఋణ సదుపాయములు వినియోగము గూర్చి వివరించారు.

డి) ప్రమోటర్లు తగిన వివరణ మరియు జవాబు ఇవ్వగలందులకు చతుర్వేది & కంపెనీ వారి ఫారెన్సిక్ ఆడిట్ రిపోర్ట్ కాపీ ను అందివ్వమని 1 వ పిటిషనర్ తన 27.11.2019 తేదీ గల లేఖ ద్వారా ప్రతివాదిని కోరినారు. అయినప్పటికీ, ఆ రిపోర్ట్ రహస్యమైనది మరియు అంతర్గత అవసరాలకు మాత్రమే అని ప్రతివాది తిరస్కరించినారు. ఆ పిదప 1 వ పిటిషనరు 13.12.2019 తేదీ గల ఉత్తరం ను పంపినారు.

ఇ) ప్రతివాది బ్యాంక్ 10.08.2020 తేదీ గల నోటీసులో 28.08.2020 తేదీ న నిర్ణయించిన వర్చుయల్ సమావేశము లో వ్యక్తిగత హియరింగ్ లో పాల్గొనమని తెలియచేయడమైనది. ఆ పిదప 1వ పిటిషనరు 14.08.2020 తేదీ ద్వారానూ మరియు వర్చుయల్ సమావేశము ప్రథమ హియరింగ్ లోనూ చతుర్వేది & కంపెనీ వారి ఫారెన్సిక్ ఆడిట్ రిపోర్ట్ కాపీని అందివ్వమని 1 వ పిటిషనర్ పునరుద్ఘాటించారు.

ఎఫ్) మెసర్స్ రాజ్ వీర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ తీసుకున్న బ్యాంక్ ఋణానికి జామీను దారులు గా ఉన్నవారు మెసర్స్ రాజ్ వీర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ రోజువారీ వ్యవహారాలలో జోక్యం లేనందున ఆ భూమిక పై వారిని మినహాయించమని 1 మరియు 2 పిటిషనర్ లు 08.12.2020 లేఖ ద్వారా ప్రతివాది బ్యాంక్ ను కోరారు.

జి) ఆ పిదప పిటిషనరు తేదీ 22.12.2020 న నిర్ణయించిన ఉద్దేశపూర్వక ఎగవేతదారులను గుర్తించే కమిటీ ముందు అదే కోరికైనటువంటి ఫారెన్సిక్ ఆడిట్ రిపోర్ట్ కాపీ ను అందివ్వమని కోరారు.

హెచ్) ఆ పిదప పిటిషనరు ది 01.03.2021 తేదీ గల ప్రతివాదికి వ్రాసిన లేఖ లో 13.12.2019, 12.02.2020 మరియు 28 .08.2020 లేఖలలోని అంశాలను పునరుద్ఘాటిస్తూ ఉద్దేశపూర్వక ఎగవేతదారులను గుర్తించే డిక్లరేషన్ కమిటీ ఆధారపడిన ఫొరెన్సిక్ ఆడిట్ రిపోర్ట్ కాపీని అందివ్వమని కోరారు. ఆ ఉత్తరముతో పాటు 2017-2018 మరియు 2018-2019 ఆర్థిక సంవత్సరములకు సంబంధించిన చెల్లింపులు మరియు వసూళ్ల స్టేట్ మెంట్ ను కూడా జత పరచనయినది.

ఐ) మరీ ముఖ్యముగా, 2017-2018 మరియు 2018-2019 ఆర్థిక సంవత్సరముల రాజ్ వీర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వారి స్టాండర్డ్ ఛార్టర్డ్ బ్యాంక్ ఖాతా ప్రకారం ఖాతా కు వచ్చిన సొమ్ములు వారి ఎగుమతి హుండీల డిస్కౌంట్ కు, వారి బ్యాంకుల కన్సార్షియమ్ కు అసలు వడ్డీలు కట్టడానికి, ముడి సరుకులు కొనుగోలుకు, జీతాలు వగైరాలకు మరియు రాజ్ వీర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ను ముందడుగు వేసే సంస్థ గా చేయుటకు కావలసిన వ్యవహారములు నిర్వహించడానికి అయ్యే ఖర్చులు చేయుటకు మాత్రమే వినియోగించినట్లు రికార్డు ప్రస్ఫుటము చేస్తుంది.

జె) ఇంతలో ది 26.04.2021 తేదీన ప్రతివాది జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్ లో దాఖలు చేసిన కంపెనీ ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ పిటిషన్ [ CIRP ] లో శ్రీ. టి. ఎస్. ఎన్. రాజా ను రిజల్యూషన్ ప్రొఫెషనల్ గా నియమించి కంపెనీ ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ పిటిషన్ ప్రక్రియను ను నిర్వహించమనిరి. ది 01.06.2021 తేదీన ఇందలి పిటిషనర్ నెంబర్లు 1 మరియు 2 ను రాజ్ వీర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కార్యాలయముకు గాని కర్మాగారానికి గాని హాజరు కావద్దని రిజల్యూషన్ ప్రొఫెషనల్ లేఖ లో తెలిపిరి.

కె) వ్యధితులైన 1 మరియు 2 పిటిషనర్లు, కంపెనీ పిటిషన్ సి. పి. ( ఐ బి) నెంబరు 747/7/హెచ్ డి బి / 2019 లోని ఐ ఏ నెంబరు 277/2021 లో ది 01.06.2021 తేదీ గల వివాదాస్పద ఉత్తర్వులను సవాలు చేస్తూ రిజల్యూషన్ ప్రొఫెషనల్ ను 1 వ ప్రతివాది గాను, స్టేటు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిని 2 వ ప్రతివాది గాను చూపిరి.

ఎల్) ఆ పిదప ప్రతివాది తేది 16.06.2021 నోటీసు ద్వారా పిటిషనర్ లను 02.07.2021 తేదీన ఉద్దేశపూర్వక ఎగవేతదారులను గుర్తించే కమిటీ ముందు హాజరు కావలెనని తెలిపిరి.

ఏం) రిజల్యూషన్ ప్రొఫెషనల్ కు మధ్య, చిన్న, సూక్ష్మ సంస్థ [ ఏం ఎస్ ఏం ఇ]అయిన రాజ్ వీర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వారు వారి యొక్క ఆసక్తిని 2021 జూలైమాసములో వ్యక్తీకరించగా దానిని రాజ్ వీర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వారు మధ్య, చిన్న, సూక్ష్మ సంస్థ [ ఏం ఎస్ ఏం ఇ] కాదు అనే భూమికపై రిజల్యూషన్ ప్రొఫెషనల్ తిరస్కరించిరి.

ఎన్) ఇందలి పిటిషనర్లు ఉద్దేశపూర్వక ఎగవేతదారులను గుర్తించే కమిటీ ముందు హాజరై ఫోరెన్సిక్ ఆడిట్ నివేదిక అందించమని మరియు వారిని రిజల్యూషన్ ప్రొఫెషనల్ రాజ్ వీర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కార్యాలయముకు రావద్దని నిషేధించినందున వారు సంబంధిత వివరాలను సమర్పించడానికి వైకల్యం అయినట్లు ముఖ్యముగా ప్రస్తావించిరి.

ఓ) మీదు మిక్కిలి పిటిషనర్లను ఉద్దేశపూర్వక ఎగవేతదారులను గుర్తించే కమిటీ 28.07.2021 తేదీ గల ప్రొసీడింగుల ద్వారా ఉద్దేశపూర్వక ఎగవేతదారులు గా గుర్తించినది. 1 మరియు 2 పిటిషనర్ ప్రమోటర్ లను ఉద్దేశపూర్వక ఎగవేతదారులు గా గుర్తించిన విషయము 10.08.2021 తేదీన తెలియ చేయబడగా, దానికి 11.08.2021 వ తేదీ గల ఈ మెయిల్ ద్వారా సమాధానము పంపుతూ అందులో రిజల్యూషన్ ప్రొఫెషనల్ పిటిషనర్లను వారి కార్యాలయముకు రావద్దని నిషేధించినందున వారు సంబంధిత ముఖ్య ఆధారాలను సేకరించి సమర్పించడానికి వీలు కాలేదని మరియు ఉద్దేశపూర్వక ఎగవేతదారులను గుర్తించే కమిటీ వారిని ఉద్దేశపూర్వక ఎగవేతదారులు గా గుర్తించిన విషయము ను తొలగించమని కోరిరి.

పి) ది 19.08.2021 తేదీన పిటిషనర్లు/ప్రమోటర్లు ప్రతివాదికి మరో ఉత్తరం లో ఋణ దాతల కన్సార్షియమ్ లో సభ్యులైన ఐడిబిఐ బ్యాంక్ సుమారు అదే సమయములో వారిపై ప్రారంభించిన ఉద్దేశపూర్వక ఎగవేతదారుల ప్రొసీడింగులను, 1 మరియు 2 పిటిషనర్ ప్రమోటర్ ల ప్రత్యుత్తరంలో వారు నిధులను ఎలా వినియోగించినది అనే వివరణ కు సంతృప్తి చెంది వారిపై " ఋణం ఇవ్వని బ్యాంక్ ల ద్వారా నిధులు మళ్ళించుచున్నారు"అనే అభియోగమును రాజ్ వీర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్[ ప్రమోటర్/డైరెక్టర్/ జామీనుదారులు] పై తొలగించడానికి నిర్ణయించిరి అని తెలిపిరి.

క్యూ) కంపెనీ పిటిషన్ సి. పి. ( ఐ బి) నెంబరు 747/7/హెచ్ డి బి / 2019 లోని ఐ ఏ నెంబరు 277/2021 లో ది 03.09.2021 తేదీ గల ఉత్తర్వుల ప్రకారం జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్ 01.06.2021 తేదీన రిజల్యూషన్ ప్రొఫెషనల్ జారీ చేసిన ఉత్తర్వులు చట్ట వ్యతిరేకముగా ఉన్నాయని ప్రకటిస్తూ ప్రమోటర్లను [1 మరియు 2 పిటిషనర్లను] వారి కార్యాలయముకు గాని కర్మాగారానికి గాని హాజరు కావచ్చని అనుమతిని ఇచ్చినది.

ఆర్) కంపెనీ పిటిషన్ సి. పి. ( ఐ బి) నెంబరు 747/7/హెచ్ డి బి / 2019 లోని ఐ ఏ నెంబరు 370/2021 లో 20.06.2021 తేదీ గల మెమోను రిజల్యూషన్ ప్రొఫెషనల్ దాఖలు చేస్తూ అందులో పిటిషనర్లు/ప్రమోటర్లు అనేక మార్లు కోరినప్పటికీ ఇందలి ప్రతివాది బ్యాంక్ 23.02.2022 తేదీన

పిటిషనర్ ప్రమోటర్ లను ఉద్దేశపూర్వక ఎగవేతదారులు గా గుర్తించిననూ ఆ విషయమును తెలియచేయుట గాని ఉత్తర్వుల కాపీని అందించుట గాని చేయలేదని తెలిపిరి.

ఎస్) కంపెనీ పిటిషన్ సి. పి. ( ఐ బి) నెంబరు 747/7/హెచ్ డి బి / 2019 లోని ఐ ఏ నెంబరు 370/2021 లో ది 20.06.2021 తేదీ గల మెమోను రిజల్యూషన్ ప్రొఫెషనల్ దాఖలు చేస్తూ ఇందలి ప్రతివాది బ్యాంక్ 23.02.2022 తేదీన పిటిషనర్ ప్రమోటర్ లను ఉద్దేశపూర్వక ఎగవేతదారులు గా గుర్తించిన ఆ విషయము ను తెలియచేయట మైనది.

టి) కంపెనీ పిటిషన్ సి. పి. ( ఐ బి) నెంబరు 747/7/హెచ్ డి బి / 2019 లోని ఐ ఏ నెంబరు 370/2021 లో జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్ ఉత్తర్వులు ఉన్నప్పటికీ ఈ పిటిషనర్లు రాజ్ వీర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ తరపున 03.08.2022 తేదీ గల రిజల్యూషన్ ప్రణాళికను 13.08.2022 తేదీ గల సవరించిన ప్రణాళికను బ్యాంకర్ల కన్సార్షియమ్ కు వారి సూచన మేరకు సమర్పించిననూ, ప్రతివాది బ్యాంక్ వాటిని పరిశీలించుటకు నిరాకరించుచున్నందున పిటిషనర్లకు మానసిక వ్యధ మరియు కూడిరాని నష్టములు కలుగుచున్నాయని పిటిషనర్లు సమర్పించిరి. కావున ఈ రిట్ పిటిషన్.

<u>రికార్డు పరిశీలించితిని.</u>

రిట్ పిటిషన్ నెంబర్లు 3665, 36737 మరియు 36751/2022 లో ది 28.09.2022 న జారీ చేసిన ఉత్తర్వులు ఈ క్రింది విధముగా ఉన్నాయి:

" ప్రతివాదుల తరపు న్యాయవాదులైన శ్రీ శ్రీనివాస్ చిట్టూరి మరియు శ్రీ వి. ఎస్. ఎన్. రాజు కోరికపై కౌంటర్ దాఖలు చేయుటకు ది 12. 10.2022 వ తేదీన లిస్టు చేయవలె.

ప్రత్యేకించి కోరినప్పటికీ, ప్రతివాది బ్యాంక్ ఫారెన్సిక్ ఆడిట్ ను ఇవ్వలేదని మరియు ప్రొఫెషనల్ పిటిషనర్ ను విధులు నిర్వర్తించకుండా ది 01.06.2021 నుండి 29.06.2022 మధ్య కాలంలో నిషేధించారని పిటిషనర్ల వాదన. అతను జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్ ఉత్తర్వుల ప్రకారం 29.06.2022 న రిజల్యూషన్ ప్రణాళికను సమర్పించెను. ఋణదాతల కమిటీ సమావేశం 09.08.2022 న జరిగినది. అయినప్పటికీ ప్రతివాది బ్యాంక్ పిటిషనర్లను ఉద్దేశపూరక ఎగవేత దారులుగా ప్రకటించినది.

ఐడిబిఐ బ్యాంక్ తరపున హాజరైన న్యాయవాది శ్రీ చిట్టూరు శ్రీనివాస్, ఋణ సమాచార కంపెనీలకు ఇప్పటకే ఐడిబిఐ బ్యాంక్ పిటిషనర్లను ఉద్దేశపూరక ఎగవేత దారులుగా తెలిపినది అని తెలియచేసినారు.

ఇందువలన ఈ అంశం పరిశీలించవలసి ఉన్నది.

ది 08.11.2021 నాటి ఉత్తర్వుల ద్వారా 12.10.2022 వరకు ఐడిబిఐ బ్యాంక్ ఉద్దేశపూర్వక ఎగవేతదారులను గుర్తించే కమిటీ తీసుకున్న నిర్ణయముపై తదుపరి చర్యలు తీసుకోవద్దని ఆదేశించబడినది. పిటిషనర్లకు ఐడిబిఐ బ్యాంక్ ఉద్దేశపూర్వక ఎగవేతదారుల సమీక్ష కమిటీ ని, భారతీయ రిజర్వు బ్యాంక్ ను పార్టీలు గా చేర్చడానికి తగిన చర్యలు తీసుకోవడానికి స్వేచ్ఛ మంజూరు అయినది.

5. ప్రతివాది బ్యాంక్ తరపున దాఖలు చేసిన కౌంటర్ అఫిడవిట్‌లో చెప్పిన అంశాలు , ప్రత్యేకించి పేరాలు 9, 11, 17 (పైన సూచించబడినవి మరియు సంగ్రహించబడినవి) ఈ క్రింది విధముగా ఉన్నాయి:

> "9. ఫోరెన్సిక్ ఆడిట్ నివేదిక అనేది జవాబు ఇస్తున్న ప్రతివాది కి రహస్య పత్రం అని మరియు అందు జవాబు ఇస్తున్న ప్రతివాది సిబ్బంది వైపు తప్పిదములు ఉంటే అవి; సిస్టమ్ లో లోటు పాట్లు ఉంటే అవి మరియు బ్యాంక్ యొక్క అభీష్టములకు హాని కలిగించే ఏదేని ఇతర అంశములు కూడా కలిగి ఉండవచ్చును. అందువలన అట్టి పత్రములను బ్యాంక్ లు ఇతరులకు ఇయ్యలేవు. అంతేకాక ఫోరెన్సిక్ ఆడిట్ నివేదికను జవాబు ఇస్తున్న ప్రతివాది ఖర్చు పై ఋణగ్రస్తుని కంపెనీ యొక్క రికార్డు పైన, బ్యాంక్ స్టేట్ మెంట్లు వగైరాల ఆధారముగా సంపాదించినది. అందువలన, దాని ప్రతిని పొందుటకు పిటిషనర్లకు హక్కు లేదు. అయినప్పటికీ అందులోని సంబంధిత భాగాలను పిటిషనర్ లకు ఈయగా ఒక పిటిషనరు అందుకొన్నట్లు రశీదు కూడా ఇచ్చారు. ఈ గుణాత్మకమైన సత్యాన్ని పిటిషనర్లు కావాలనే మరుగు పరిచారు. అందువలన ఈ రిట్ పిటిషన్ కు గుణ గణములు లేనందున కొట్టి వేయవలసి వున్నది.
>
> 11. ……….ఈ గమనించిన అంశముల నుండి రక్షణ కలిగించుకొను వారి వాదనను సమర్పించడానికి వారికి ఏ నివేదిక, అధమ పక్షం ఫోరెన్సిక్ ఆడిట్ నివేదిక, అవసరం లేదు. ఇది ఇలా ఉన్నప్పటికీ ప్రతివాది నివేదిక లోని సంబంధిత భాగాలను ఇచ్చారు. ప్రజాధనం ను తిరిగి వసూలు చేయు ప్రక్రియను నిలుపు చేయాలని స్పష్టమైన ఉద్దేశ్యము తోనే ఇటువంటి తుచ్ఛమైన పిటిషన్ ను ఏ విధమైన సుగుణములు లేకపోయినా ఈ రిట్ పిటిషన్ ధాఖలు చేసినట్లు గోచరిస్తున్నందున నిర్దిష్టమైన ఖర్చులతో కొట్టి వేయాలని సమర్పించబడినది.

17. ఈ కోర్టు ది 28.09.2022 వ తేదీన జారీ చేసిన మధ్యంతర నిలుపుదలని చూపిస్తూ వారికి అర్హత లేకపోయిననూ వారి రిజల్యూషన్ ప్రణాళికను అమలు చేసుకోవాలని ప్రయత్నిస్తున్నారని సమర్పించబడినది. పిటిషనర్ల వాదనను అంగీకరించి ఈ గౌరవ కోరు వారు ప్రకటనను రద్దు చేస్తూ, అందులో ఈ గౌరవ కోర్టు వారు ఏదైనా తప్పిదములను ఎత్తి చూపితే వాటిని సవరించుకుంటూ ప్రతివాది పిటిషనర్లను ఉద్దేశపూర్వక ఎగవేతదారులుగా ప్రకటించుటకు తాజాగా ప్రొసీడింగులను ప్రారంభించవచ్చని పిటిషనర్ల వాదనలను అంగీకరించకుండా తెలిపిరి. ఇట్టి పరిస్థితి లో గౌరవ కోర్టు వారు జారీ చేసిన ఉత్తర్వుల మిష లో పిటిషనర్లు వారి రిజల్యూషన్ ప్రణాళికను అమలు చేసుకోవాలని ప్రయత్నిస్తున్నారని అది నిబంధన 29 ఏ లోని అంశాలకు ఉల్లంఘన కాగలదు. అందువలన ఈ గౌరవ న్యాయస్థానం ప్రజా హితం విధానానికి, ఆర్థిక వ్యవస్థ శ్రేయస్సు వగైరా దృష్ట్యా వసూలు ప్రక్రియను నిలువరించ కుండా ఉండగలందులకు పిటిషనర్లను అనుమతించ వలదని ప్రతివాది ప్రార్థిస్తున్నారు.

22. జవాబు లోని 11 – 15 నంబర్ల పేరా లలో బ్యాంక్ ఉద్దేశపూర్వక ఎగవేతదారులను గుర్తించి ప్రకటించే క్రియ లో ప్రతి అడుగు లోనూ పిటిషనర్లు వారు వారి యొక్క వాదనను తెలియ చేసుకోడానికి తగిన అవకాశము సమకూర్చినది. ఈ జవాబు ఇస్తున్న ప్రతివాది స్వచ్చతతో ఈ ప్రక్రియ ను కడు జాగ్రత్తగా నిర్వహించెను. నిజానికి పిటిషనర్లు అంగీకరిస్తున్నట్లుగా వారు ఈ నిధులను ఖర్చుల కొరకు ఋణ మంజూరు నిబంధనల కు వ్యతిరేకముగా వేరే బ్యాంక్ ద్వారా నిర్వహిస్తున్నారు అన్న ఒక్క అంగీకారం, పిటిషనర్ల దుష్ప్రవర్తనను రుజువు చేస్తున్నందున అది ఒక్కటియే వారు ఎగవేతదారులనుటకు మరియేది అవసరము లేకుండా చాలును.

6. పిటిషనర్ల తరపున న్యాయవాది ఈ క్రింది వాదనలను సమర్పించిరి:

i) పిటిషనర్లను, భారతీయ స్టేట్ బ్యాంక్ భారత రాజ్యాంగంలోని 19(1) (జి) అధికరణ ప్రకారం పిటిషనర్లకు ఈయబడిన ప్రాథమిక హక్కులను తీవ్రముగా ఉల్లంఘన చేసినందున, ఉద్దేశపూర్వక ఎగవేతదారులుగా గుర్తించే డిక్లరేషన్ కమిటీ [ ఈ పిటిషన్ లోని 2 వ ప్రతివాది ] 28.07.2021 వ తేదీన నెంబర్ ఎస్ బి ఐ / ఎస్ ఏ ఏం బి / ఎస్ ఇ సి /జె వి కె / ఎల్ ఆర్ ఎస్ / 2020-2021/287 ద్వారా జారీ చేసిన ప్రొసీడింగ్‌లను, ఉద్దేశపూర్వక ఎగవేతదారుల సమీక్ష కమిటీ [ ఈ పిటిషన్ లోని 3 వ ప్రతివాది ] 23.02.2022 తేదీన తదనుగుణముగా ఇచ్చిన ఉత్తర్వులు రద్దు చేయాలని వాదించారు.

ii) పిటిషనర్లను ఉద్దేశపూర్వక ఎగవేతదారులుగా గుర్తించడానికి ఉపకరించిన ఫొరెన్సిక్ ఆడిట్ రిపోర్ట్ కాపీ ఇవ్వమని పిటిషనర్లు పలుమార్లు కోరినప్పటికీ ఈ ప్రతివాది దృఢముగా తిరస్కరించెను.

Iii) ది 01.06.2021 తేదీన ఇందలి పిటిషనర్ ను రాజ్ వీర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కార్యాలయముకు గాని కర్మాగారానికి గాని హాజరు కావద్దని రిజల్యూషన్ ప్రొఫెషనల్ లేఖ లో తెలిపినందున పిటిషనర్లు ఉద్దేశపూర్వక ఎగవేతదారులుగా గుర్తించే డిక్లరేషన్ కోసం కమిటీ ముందు పిటిషనర్ల ముఖ్య పత్రాలను సమర్పించడం లో నివారింపబడ్డారు.

iv) ఉద్దేశపూర్వక ఎగవేతదారులుగా గుర్తించే డిక్లరేషన్ కోసం కమిటీ పిటిషనర్లను కార్యాలయముకు గాని కర్మాగారానికి గాని హాజరు కావద్దని రిజల్యూషన్ ప్రొఫెషనల్ లేఖ లో తెలిపిన విషయము తెలిసినప్పటికీ పిటిషనర్లను ఉద్దేశపూర్వక ఎగవేతదారులుగా గుర్తించడం ను రద్దు చేయవలసి ఉన్నది.

v) పిటిషనర్లుకు ఉద్దేశపూర్వక ఎగవేతదారుల సమీక్ష కమిటీ ఉత్తర్వులు అందనందున ఉద్దేశపూర్వక ఎగవేతదారుల సమీక్ష కమిటీ తన మనస్సును స్వతంత్రముగా ఉపయోగించి పిటిషనర్లను ఉద్దేశపూర్వక ఎగవేతదారులను గుర్తించి ప్రకటించే క్రియను రద్దు చేయవలసి ఉన్నది.

Vi ) పిటిషనర్లను ఉద్దేశపూర్వక ఎగవేతదారులుగా గుర్తించే డిక్లరేషన్ కమిటీ ఫొరెన్సిక్ ఆడిట్ రిపోర్ట్ పై ఆధార పడినది కానీ అట్టి దానిని పిటిషనర్లకు ఎప్పుడూ ఈయలేదు.

Vii) సహజ న్యాయ సూత్రములు అనుసరించకుండా పిటిషనర్లను ఉద్దేశపూర్వక ఎగవేతదారులుగా ప్రకటించి, తద్వారా దివాలా స్మృతి లోని సెక్షన్ 240 ఏ ప్రకారం పిటిషనర్లు రిజల్యూషన్ ప్రణాళికను దాఖలు చేయవలెనన్న నిబంధన ప్రకారం పిటిషనర్లు రిజల్యూషన్ ప్రణాళికను దాఖలు చేయకుండా నిలువరించుటకు, ప్రతివాది బ్యాంక్ ఉద్దేశపూర్వక ఎగవేతదారులను గుర్తించి ప్రకటించే క్రియ బ్యాంక్ దురుద్దేశ్యముతో ఉన్నందున రద్దు చేయవలసి ఉన్నది.

పైన ఉదహరించిన సమర్పణలపై ఆధారపడి పిటిషనర్ల న్యాయవాది ఈ రిట్ పిటిషన్ ను అనుమతించవలసి ఉన్నది అని వాదించిరి.

7. ప్రతివాది బ్యాంక్ తరపు న్యాయవాది ప్రధానముగా ఈ క్రింది వాదనలను ముందుంచారు:

i) పిటిషనర్లకు ఈ జవాబు ఇస్తున్న ప్రతివాది కి వాణిజ్య ఒప్పందాల పై ఋణగ్రస్తుడు ఋణదాత సంబంధము ఉన్నందున ఈ రిట్ పిటిషన్, రెస్పాండెంట్ బ్యాంక్ పై చెల్లనేరదు.

ii) ప్రతివాది బ్యాంక్ తన బాకీలు వసూలు చేసుకొనుటలో చట్టబద్దమైన విధిని లేదా ప్రజా సంబంధిత విధి ని నిర్వహించుట లేదు కనుక ఈ కారణం గా రిట్ పిటిషన్ నిర్వహించ బడజాలదు.

iii) ప్రతివాది బ్యాంక్ పిటిషనర్లను ఉద్దేశపూర్వక ఎగవేతదారులుగా ప్రకటించే క్రమం లో ప్రతి అడుగు లోనూ పిటిషనర్లకు వారి వాదన తెలియ చేసుకునేటందులకు తగిన అవకాశము ఈయడమైనది.

iv) ఈ జవాబు ఇస్తున్న ప్రతివాది స్వచ్చత తో ఈ ప్రక్రియను కడు జాగ్రత్తగా నిర్వహించెను.

v) పిటిషనర్లు వారి పొదుపు ఖాతా నుండి చేసిన చెల్లింపులకు సరియగు సమాదానము/జవాబు ఇచ్చుటలో విఫలం అయినందున, వారు హెచ్చు మొత్తములో ప్రతివాది బ్యాంక్ కు చెల్లించ వలసి ఉన్ననూ చెల్లింపును తప్పించు కొనుటకు ప్రయత్నిస్తున్నందున మరియు వ్యాజ్యానికి ఆశ్రయిస్తున్నందున వారిని ఉద్దేశపూర్వక ఎగవేతదారులుగా చేర్చమని సిఫారసు చేయవలసి వచ్చినది.

ప్రతివాదులు దాఖలు చేసిన కౌంటర్ అఫిడవిట్ లోని అంశములు పైన ఉదహరించిన సమర్పణల ఆధారములుగా చేసుకొని 1, 2 మరియు 3 ప్రతివాదుల తరపు న్యాయవాది ఈ రిట్ పిటిషన్ను ప్రారంభం లోనే కొట్టి వేయమని వాదించిరి.

చర్చ మరియు ముగింపు

8. గౌరవ సర్వోన్నత న్యాయస్థానం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు ఇతరులు వర్సెస్ రాజేష్ అగ్రవాల్ మరియు ఇతరులు అనే కేసు 2023 (6) ఎస్ సి సి 1 లో ప్రచురితమైన తీర్పులో ఖాతా ను మోసం అని వెల్లడించే సందర్భం లో ఖాతాదారులకు నోటీసు అమలు చేసి వారిని ఫోరెన్సిక్ ఆడిట్ నివేదిక లో కనుగొన్న అంశముల పై సంజాయషీ కోరి అవకాశం ఇచ్చిన తర్వాతనే చేయాలని అన్నది. ఏదేని ఖాతాను మోసముది అని వెల్లడించే ముందు ఫోరెన్సిక్ ఆడిట్ నివేదిక అందించబడవలెనని ఇది సూచిస్తున్నది. పిటిషనర్లను ఉద్దేశపూర్వక ఎగవేతదారులుగా గుర్తించే డిక్లరేషన్ కోసం పిటిషనర్లకు ఫోరెన్సిక్ ఆడిట్ నివేదిక అందించబడి తగిన అవకాశం ఇచ్చి ఆ సహజ న్యాయ సూత్రాలను విధిగా పాటించాలని, కానీ ప్రస్తుత కేసులోని రికార్డు ఆధారము గానూ ప్రతివాది కౌంటరు అఫిడవిట్ లోని 9 ,11,17 పేరాలలో [పైన విశదీకరించిన, సూచించినట్లు] అంగీకరించినట్లు జరగలేదని ఈ న్యాయస్థానం సూత్రప్రాయముగా అభిప్రాయ పడుతుంది.

9. పిటిషనర్ల తరపున రిట్ పిటిషన్ కు మద్దతుగా వేసిన అఫిడవిట్ లోని 12 వ పేరా లో 1 వ పిటిషనరు తన 27.11.2019 లేఖ ద్వారా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిని తనకు ఫోరెన్సిక్ ఆడిట్ నివేదిక ప్రతి ని ఇవ్వమని కోరినట్లు స్పష్టం గా సూచిస్తున్ననూ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు వారి 29.11.2019 లేఖ ద్వారా ఫోరెన్సిక్ ఆడిట్ నివేదిక పిటిషనరుకు అందించుటకు నిరాకరించిరి.

ఆ 29.11.2019 తేదీ గల స్టేట్ బ్యాంక్ఆఫ్ ఇండియా, డిప్యూటీ జనరల్ యొక్క లేఖ ఈ క్రింది విధముగా ఉంది:

" ది 27.11.2019 మీ లేఖ ద్వారా ది 14.11.2019 తేదీ గల మా లేఖ నెంబర్. ఎస్ ఏ ఏం/ఎస్ ఇసి /ఇ ఎస్ ఎన్/919 ప్రకారం బ్యాంక్ వారి నిబంధనలకు లోబడి, ఫోరెన్సిక్ ఆడిట్ నివేదిక అనేది ఆంతరంగికం, రహస్యమైనది మరియు మా యొక్క ఆంతరంగిక ప్రయోజనాల కొరకు. అందువలన అట్టి నివేదికను మీతో పంచ కోవడం సాధ్యం కాదు.

02. మేము మీకు పంపిన నోటీసు లోని అంశములకు సంబంధించి మీరు మీ యొక్క స్టేట్మెంట్ /సలహా ను అడిగిన వివరణ లకు సంబంధించి, దయచేసి తెలియ చేయగలరు.

౦3. మేము మా నోటీసు లో ఉదహరించిన వివరణలను మా నోటీసులోని కాల పరిమితి లో ఇవ్వక పోతే, మీరు వివరణ ఇవ్వడానికి సిద్ధంగా లేరని లేదా మీకు వివరించడానికి ఏమి లేదని భావించ బడుతుంది. నోటీసు ప్రకారం బ్యాంక్ తదుపరి చర్యలను ప్రారంభం చేస్తుంది."

10. ప్రతివాది బ్యాంక్ తన కౌంటర్ అఫిడవిట్ లో, ముఖ్యంగా 9, 11, 17 పేరాలలో

[పైనుండి సంగ్రహించిన సూచించిన] ది 29.11.2019 నాటి లేఖలోని విషయాలను పూర్తిగా పరిశీలించడం ఎస్ బి ఐ, డిప్యూటి జనరల్ మేనేజర్, 28.07.2021 మరియు 23.02.2022 తేదీలలోని ఉద్దేశపూర్వక ఎగవేతదారులుగా ప్రకటించడం వలన సవాలు చేయబడిన ఉత్తర్వులు ఆమోదించడానికి ముందు పిటిషనర్లకు ఫోరెన్సిక్ ఆడిట్ నివేదిక అందించబడలేదని పిటిషనర్లను ఉద్దేశపూర్వక ఎగవేతదారులుగా ప్రకటిస్తూ, అదే విధంగా అనుసరించాల్సిన విధానానికి విరుద్ధమని స్పష్టంగా సూచిస్తున్నారు. ప్రతివాది బ్యాంక్ ద్వారా ఉద్దేశపూర్వక ఎగవేతదారుల డిక్లరేషన్ కోసం ప్రొసీడింగ్‌లను నిర్వహించడం కోసం ప్రతివాది బ్యాంక్ తప్పును అంగీకరించినట్లు స్పష్టంగా సూచిస్తుంది.

11. పరిగణనలోకి తీసుకోవడం:

(ఎ) 2023 (6 ) సుప్రీం కోర్టు కేసులు లోని 1 వ పేజీ లోని 81 మరియు 95 పేరాలలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు ఇతరులు వర్సెస్ రాజేష్ అగ్రవాల్ మరియు ఇతరులు అనే కేసులో నివేదించబడిన తీర్పులో అపెక్స్ కోర్టు నిర్దేశించిన చట్టపరమైన మరియు అభిప్రాయం ప్రకారం రుణగ్రహీతల ఖాతాను సూత్రప్రాయంగా మోసం అని వర్గీకరించడం ముందు, పిటిషనర్లను ఉద్దేశపూర్వక ఎగవేతదారులుగా ప్రకటించే ముందు ప్రస్తుత కేసు వాస్తవాల నుండి ఇక్కడ ప్రతివాది బ్యాంకు అనుసరించాల్సిన సూత్రాల ను పాటించాలి ,

(బి ) కేసు యొక్క పైన పేర్కొన్న వాస్తవాలు మరియు పరిస్థితులను సరిగ్గా పరిగణనలోకి తీసుకోవడం,

(సి) ది 28.09.2022 నాటి పిటిషనర్లకు అనుకూలంగా మంజూరు చేయబడిన మధ్యంతర ఉత్తర్వులు తేదీ ఈ నాటికి అమల్లో ఉన్న వాటిని సక్రమంగా పరిశీలిస్తే,

(డి ) ప్రతివాది బ్యాంకు తరపున దాఖలు చేసిన కౌంటర్ అఫిడవిట్‌లో ప్రత్యేకించి పేరా 9, 11, 17 (పైన సూచించిన మరియు సేకరించినవి ) సక్రమంగా పరిశీలిస్తే,

(ఇ) ఎస్ బి ఐ, డిప్యూటీ జనరల్ మేనేజర్ యొక్క ది 29.11.2019 నాటి లేఖలోని అంశాలను సక్రమంగా పరిగణనలోకి తీసుకుంటే, ది 28.07.2021 తేదీన 2వ ప్రతివాది ఆమోదించిన సవాలు చేయబడిన ఉత్తర్వులు ది 23.02.2022 తేదీన 3వ ప్రతివాది ద్వారా ఆమోదించారు మరియు అట్టి సవాలు చేయబడిన ఉత్తర్వులను ఆమోదించడానికి ముందు ఫోరెన్సిక్ ఆడిట్ నివేదిక పిటిషనర్లకు అందించబడలేదని స్పష్టంగా సూచిస్తుంది..

ప్రార్థించిన విధంగా రిట్ పిటిషన్ అనుమతించబడింది.

12. అయితే, పిటిషనర్లను ఉద్దేశపూర్వక ఎగవేతదారులుగా ప్రకటించే ప్రక్రియను ఆ ప్రకారం సలహా ఇస్తే, సహజ న్యాయ సూత్రాలకు అనుగుణంగా చట్ట ప్రకారం మళ్లీ ప్రారంభించేందుకు ప్రతివాది బ్యాంకుకు స్వేచ్ఛ ఉంటుందని గమనించబడింది. అయితే, ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వు లేదు.

ఇతర పిటిషన్లు, ఏవైనా పెండింగ్‌లో ఉంటే, మూసివేయబడ్డాయి.

★★★